## బహిరంగ సభకు భారీగా తరలిన

# టిబిజికెయస్ నాయకులు

శామ్, జనవరి18(కెరటం ప్రతినిధి)

టిబిజీకేయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మేల్సి కల్వకుంట్ల కవితక్క నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.యస్ పార్టి స్థానిక శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు, టిబిజికెయస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు అదేశానుసారం టిబిజికెయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్తగూడెం ఏరియా టిబిజికెయస్ నాయకులు, టిబిజికేయస్ శ్రేణులు ఖమ్మం బి.అర్.యస్ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. టిబిజీకేయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మేల్సీ కల్వకుంట్ల కవితక్క, టిబిజికెయస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు బహిరంగ సభలో పాల్గోన్నారు. ఉద్యమ సింహమైన కెసిఆర్ దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టి.ఆర్.యస్ పార్టీని మారుస్తూ బి.ఆర్.యస్ పార్టీని స్థాపించి జాతీయ రాజకీయల్లో



చక్రం తిప్పి మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని రక్షించడానికి భారతదేశ ప్రజలందరికీ తెలంగాణ తరహా పాలన ఆందించే దిశగా ఖమ్మం నడిబొడ్డున సమర శంకరావం పూరించడం శుభ పరిణామమని టి.బి.జి.కె.యస్ ఉపాధ్యక్షులు ఎండి రజాక్ తెలిపారు. జై కెసిఆర్.. జై జై కెసిఆర్.. జై భారత్.. జై జై భారత్ అంటూ హొరెత్తిన నినాదాలతో సింగరేణి గులాబీ శ్రేణులు ఆనందంతో ఖమ్మం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార్ స్వామి, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, చెరిపల్లి నాగరాజు, శనగరపు కుమార్,శనిగరపు శంకర్, కే.నట్రాజ్, సుద్దాల నర్సింగం, డి.శేఖర్ బాబు, సెంట్రల్ కమిటీ మురాద్, గుండా రాయలింగు, ఈ.మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, బ్రాంచ్ కమిటి నిమ్మల రాజేశ్వర్రావు, సకినాల సమ్మయ్య, మాధవ్, లింగాల జోసఫ్, బాలేరు, వెజ్జల శ్రీనివాస్, యం.కోమరయ్య, వల్లాల శంకర్, చిరంజీవి, సిహెచ్ దేవేందర్, కలవల శ్రీనివాస్, వల్లాల రాజేశం, అంతడపుల శివ, చిన్ని, రాజేష్, నాగేశ్వరరావు, పోచం శ్రీనివాస్, రవి, భరత్, శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు,శేఖర్, కే.కుమార్, కొప్పుల కుమార్,హనోక్ రాజ్, చంద్రమోహన్, జి.దుర్గాప్రసాద్, ఈశ్వర్, కవిరాజ్, పాష, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.





# ఖమ్మం సభ గ్రాండ్ సక్సెస్

**వనమా నేతృత్వంలో భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

**హర్షం వ్యక్తం చేసిన శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ**

శామ్, జనవరి18(కెరటం ప్రతినిధి)



మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు న్యాయకత్వంలో నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారని, ఖమ్మం సభ విజయవంతం కావడం పట్ల ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మంలో సిఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఎంపీటీసీలు భూక్యా స్వాతి, తరాల రామ్మూర్తి, శ్రీనగర్ పంచాయతీ నుండి అత్యధికంగా మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ మాట్లాడుతూ.. దేశానికి కాబోయే నాయకుడు సీఎం కేసీఆర్ అని, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఖమ్మం సభకు హాజరుకావడమే అందుకు నిదర్శనమన్నారు. సభ విజయవంతానికి ఎమ్మెల్యే వనమా నేతృత్వంలో నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారని తెలియజేశారు.



# అన్ని ఇంద్రియాలలో ప్రధానమైనది నేత్రం

- **అంధత్వం బారి నుండి రక్షణ పొందాలి**
- **ప్రతిఒక్కరు కంటి వెలుగులో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్సు**

శామ్, జనవరి18(కెరటం ప్రతినిధి)

అన్ని ఇంద్రియాలలో ప్రధానమైనది నేత్రమని ప్రతిఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకుని అంధత్వం బారి నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ నుండి వైద్యాధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, యంపిడిఓలు, యంపిఓలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాల్టీల పరిధిలో కంటివెలుగు కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం గ్రామ పంచాయతి, మున్సిపాల్టీలలో కంటివెలుగు క్యాంపులు నిర్వహించాలని చెప్పారు.

కంటి వెలుగు కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు 48 టీములు ఏర్పాటు చేశామని, 19వ తేదీ ఉదయం 9 గంటలకు అన్ని కేంద్రాలలో ఈ ఉచిత కంటివెలుగు శిభిరాలు ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు. మనిషికి కంటి చూపు అత్యంత ప్రధానమైదని కంటిచూపు పునరుద్ధరణకు చేపట్టిన ఈ మహొత్తర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశంసలు పొందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అన్ని కేంద్రాలకు కంటిపరీక్షలు నిర్వహించు సిబ్బందితో పాటు మెటీరియల్ సరఫరా జరిగిందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. టీములు ఉదయం 8.30 గంటలకు క్యాంపులకు చేరుకుని 9 గంటల నుండి కార్యక్రమం ప్రారంభించాలని, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని చెప్పారు.

మారుమూల ప్రాంతాల ప్రజలకు కంటివెలుగు కార్యక్రమాన్ని తెలియచేసి కంటిపరీక్షలు నిర్వహించుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. క్యాంపులు నిర్వహణ తీరు పర్యవేక్షణకు ప్రత్యేకంగా టీములు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీడింగ్ సమస్య ఉన్న వారికి పరీక్ష తదుపరి తక్షణమే కంటి అద్దాలు అందచేయాలని, ఇతర సమస్యలున్న వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు ఆధారంగా 10 రోజుల్లో కంటి అద్దాలు అందచేయనున్నట్లు చెప్పారు. క్యాంపునకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంటతెచ్చుకోవాలని, ఆధార్ ఆధారంగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కంటి వెలుగు సిబ్బంది ప్రారంభపు రోజంతటి ఉత్సాహంతో మిగిలిన 100 రోజులు పనిచేయాలని చెప్పారు. కంటి వెలుగు క్యాంపుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్యాంపులో మంచినీరు, కుర్చీలు, షామియనాలు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ కారణాల వల్ల ప్రజలు కంటి సమస్యను సకాలంలో గుర్తించక అంధత్వ బారిన పడుతున్నారని, కంటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ఈ మహొత్తర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, కంటి సమస్యల నుండి పరిపూర్ణ కంటిచూపును పొందాలని ఆయన పేర్కొన్నారు. సుదూరంగా ఉన్న గ్రామాల ప్రజలు కంటి వెలుగులో కంటిపరీక్షలు నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని యంపిఓలను ఆదేశించారు.

కంటివెలుగు ప్రారంభ కార్యక్రమంలో అన్ని మండలాలు, మున్సిపల్ ప్రత్యేక అధికారులు పాల్గొనాలని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇంత మంచి కార్యక్రమం నిర్వహణలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ఏ రోజు కార్యక్రమ వివరాలు అదే రోజు డేటా ఎంట్రీ చేయాలని, పెండింగ్ ఉంచొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమా కాంత్, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు యంపిడిఓలు, యంపిఓలు, వైద్యాధికారులు, కంటివెలుగు సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశం**

శామ్, జనవరి18(కెరటం ప్రతినిధి)

గణతంత్ర దినోత్సవ వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో బుధవారం ఐడిఓసీ కార్యాలయం నుండి టెలి కాంప్లెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాకావిష్కరణ అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి చేయనున్న ప్రసంగ పాఠాన్ని తయారు చేయాలని డిపిఆర్ఓను ఆదేశించారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. ప్రగతి మైదానంలో పారిశుద్ధ్య కార్యక్ర మాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకలు వీక్షణకు వచ్చిన అధితులు కొరకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం, చుంచుపల్లి తహసీల్దార్ లకు సూచించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి చేయనున్న ప్రసంగ పాఠం తయారీకి అన్ని శాఖల అధికారులు వారి శాఖల్లో సాధించిన ప్రగతిపై ప్రగతి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్ళ ఏర్పాటుకు డిఆర్డిఓకు జాబితా ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.